# ఇదెక్కడి న్యాయం?

★



రచన: శ్రీమతి పసల సీతారత్నమాంబ

[కేవలం మహిళలకు హక్కులు, సమానత్వాలే కాకుండా కొన్ని బాధ్యతలు ఉంటాయి. అందరికీ లేకపోయినా ఈ కథలో, సుజాత కెదురయిన సమస్య కొంతమంది మహిళలకైనా ఎదురౌతూనేవుంది. వారు మింగలేక, కక్కలేక వారి సమస్యకు పరిష్కారం ఏమిటో అర్థంకాక తికమకపడుతున్నారు. అలాంటి వారి సమస్యలను ఆధారం చేసుకుని రాసిన కథే "ఇదెక్కడి న్యాయం"

—పి. సీతారత్నమాంబ]

డియర్ మాధవీ—


నీకీ లెటరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని తెలుసు. సుజాత ఇంత పెద్ద లెటరు రాసిందేమిటా అని! మధూ—మనమధ్య స్నేహమున్నా కుటుంబ సమస్యలేమి చెప్పలేదు. నేనీ లెటరు ద్వారా తెలియచేయకపోయినా తర్వాతయినా తెలుసుకుంటావు.

కాని నా హృదయభారం ఎవరితో చెప్పుకుని తగ్గించుకోను. ఎవరితో చెప్పలేకపోతే ఇంకా ఎక్కువయి నన్ను దహించివేసేటట్లుగా వుంది. అన్నయ్యా చనిపోయిన సంగతి తెలుసుగదా. చనిపోయిన అన్నయ్యకంటే, బ్రతికున్న అమ్మా, నాన్నలను చూసి బాధపడాల్సి వస్తుంది. వాళ్ళ అవస్థలకు వాళ్ళనొదిలి వుండలేకపోయాను.

మా పుట్టింటి ఆర్థికపరిస్థితులను గురించి నేనెపుడూ పట్టించుకోలేదు. కారణం? నాకే లోటూ రాకుండా పెంచారు, అసలు నన్నింత వరకు చదివించటం అమ్మకు సుతారము ఇష్టం లేదు. నాన్న అన్నయ్యల పట్టుదలలతో బి.ఏ. పూర్తి చేశాను. అప్పటికే అన్నయ్య బి.ఇ. పూర్తిచేసి ఉద్యోగంలో చేరాడు, మా ఇద్దరి చదువులు పూర్తయేసరికి ఉన్న పొలం కాస్త హరించుకు పోయింది. నాన్న రిటైరయ్యారు. బి.ఇడి. ట్రైనింగయిన నేను ఉద్యోగం చేస్తా నన్న ఆలోచనను కట్టిపెట్టించి ఇల్లు తాకట్టు పెట్టి కొంత తీసుకొచ్చి, నాన్న ప్రావిడెంటు ఫండుతో ఉన్నంతలో ఘనంగ పెళ్ళిచేశారు. మా పెళ్ళయి నాలుగు సంవత్సరాలయింది.

LPC

ఎల్. పి. సి.



మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

: వివరములకు :

Grams : "NAIDUBROS" Phone : Office : 22409 Works : 22757

**THE EL-P-EM INDUSTRIALS**

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002


ఏవిధమైన కలతలు లేకుండా "సంసారం, స్వర్గం" అన్నట్లుగా గడచాయి. ఇంటిలో కొద్ది మార్పులొచ్చాయి. మామగారు పోయారు. ఆడబిడ్డ పద్మ పెళ్ళిచేశాం. స్కూటర్ మీద వారు నేను గాక, బాబు వెలిశాడు. అన్నయ్యకు శెలవు దొరికితే చాలు రెక్కలు కట్టుకువాలేవాడు చేతినిండా ప్యాకెట్లుతో. బావ, మరుదులిద్దరి కబుర్లకి అంతుండేదికాదు.

అన్నయ్య పెళ్ళి చెయ్యాలని అమ్మ ఆరాటపడుతుంది, అన్నయ్య ఇదిగో అదిగో అంటూ వాయిదా వేస్తువచ్చాడు. శుభవార్తకోసం ఎదురుచూస్తున్న నేను టెలిగ్రాం తెచ్చిన దుర్వార్త చూసి స్థంబించిపోయాను. యాక్సిడెంట్ జరిగి అన్నయ్య పోయాడన్న వార్త నమ్మలేక, నిజాన్ని కాదనలేక. అమ్మ, నాన్నల సంగతి సరేసరి. ఒక నెల రోజులతర్వాత అమ్మ, నాన్నల నొదలి మా ఇంటికి తిరిగివచ్చాను!


రోజు, రోజుకి పరధ్యానంగావున్న నన్ను దగ్గరగా తీసుకుంటూ, చూడు సుజా మీ అన్నయ్యను మర్చిపోవటం కష్టమే. నాలుగు సంవత్సరాల బంధుత్వంలో నాకే మరుపురావటం లేదు. నీకు బాధలేదని అననుకాని మర్చిపోవాలి తప్పదు. నీవిలావుంటే నాకింటికి రావటమంటె భయంగావుంది. బాబు బిక్కముఖంతో చూస్తున్నాడు. అంటూ బాబుని దగ్గరగా తీసుకొచ్చారు. అవును వారికోసమైనా నేను దిగులుమ్రింగాలి అనుకుంటు బాబుని తీసుకు


న్నాను. సాధ్యమైనంతవరకు సినిమా, షికార్లంటూ నన్ను నవ్వించే ప్రయత్నం చేసేవారు. రోజులు గడచిపోతున్నాయి.

సరదాగ ఎప్పుడో గరల్స్ హైస్కూలుకి పెట్టిన అప్లికేషనుకు జాయినవమని ఆర్డర్సు వచ్చాయి. కొంత రిలీఫిస్తుందని వారినడిగాను. నువ్వు సంతోషంగా వుండటమే కావాల్సిందని జాయినవమన్నారు. అమ్మ నాన్నను చూడాలనిపించి శెలవు చూసుకుని బాబుని తీసుకుని బయల్దేరాను. వారికి వీలుపడదని బాబుని నన్ను ట్రైనెక్కించారు.

ఊళ్ళోకెళ్ళగానె తెలిసిన విషయం— తాకట్టుపెట్టుకున్న మార్వాడీ, ఇల్లు స్వాధీనం చేసుకున్నాడు. ఇంటికి ఇచ్చిన కొద్ది డబ్బుతో చిన్న ఇంటిలో వుంటున్నారు. నాన్న జబ్బుతో బల్లిలా మంచానికి అతుక్కుపోయారు. అమ్మ ఇస్త్రీళ్ళు కుడుతూ జరుపుతోంది. చూశావా మధూ? నా పుట్టింటి పరిస్థితి ఎంత దిగజారిపోయిందో, వారిని చూసిన నాకు దుఃఖమాగ లేదు.

మీరీలావుండి నాకెందుకు కబురు చేయలేదు. మా ఇంటికెళ్దాంరండి అన్నాను. నా మాటలకు నాన్న నీరసంగ నవ్వారు, అమ్మ బాధపడ్తూ అంది—మా రాత బాగుంటె వాడే బ్రతికేవాడు. ఆడపిల్ల సొమ్ము తింటే లోకం ఏమనుకుంటుంది. అమ్మ మాటలకు కోపంగా ఏం అన్నయ్యలా నన్ను కనిపెంచలేదా అన్నాను. నాన్న నా తల నిమురుతూ ఆడ






ఎల్లప్పుడూ...

ఒలింపిక్

బ్లూబర్డ్ బనియన్లనే

ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు-638604.


పిల్ల పెళ్ళయ్యేంత వరకేనమ్మా హక్కు. నీవు అనుకున్న అల్లుడు మనవాడౌతాడా? అంటూ నాన్న నిట్టూర్చారు. నేను ఆలోచనలో పడ్డాను. వారికెలా సహాయపడాలో అని.

ఈ వృద్ధాప్యంలో వారు విశ్రాంతి తీసుకోవాల్సిందిపోయి ఎందుకిన్ని బాధలుపడవలసి వచ్చింది? అన్నయ్యలా మగాడినై పుట్టివుంటే చదువు లేకపోయినా కూలి చేసయినా పోషించాల్సిందే. ఇపుడు నాకేం తక్కువ? చదువుంది, ఉద్యోగంవుంది ఒక నిర్ణయానికివచ్చి వెంటనే బయల్దేరాను అమ్మ నాన్న. బ్రతిమాలినా వినక. రాగానే అడిగారు ఎలావున్నారు సుజా మీ అమ్మా నాన్న. ఫర్వాలేదు బాగానేవున్నారన్నాను.

రాత్రి మరలా అడిగారు, ఏమిటీ సుజా ఊరు నుండి వచ్చిన దగ్గర్నుండి అదోలావున్నావు? అప్పుడు చెప్పాను మొదటినుండీ వారి పరిస్థితి, ప్రస్తుతం ఇపుడు వారనుభవిస్తున్న దారిద్ర్యపు స్థితి గురించి. అలాగ పాపం అంటూ సానుభూతి చూపించారు. కాని వారివద్దనుండి నేనాశించింది కేవలం సానుభూతి కాదు మధూ, మీ అమ్మా, నాన్నలును తీసుకురాకపోయావా అనో, లేక మనం నెలనెల కొంత డబ్బు పంపిద్దాం అనో అంటారు అనుకున్నాను. నా మనస్సంత అదోలా ఐపోయింది. చివరికెలాగో ధైర్యంచేసి చెప్పాను మావాళ్ళకెలాగైన మనం సహాయపడాలండి అని. అదెలా కుదురుతుంది? నెలనెల నా జీతం డబ్బులో కొంచెం పంపిస్తుంటాను. తీక్షణంగాచూస్తూ "అది మనస్సులో పెట్టుకునే నీవీ ఉద్యోగంలో చేరింది? అన్నారు. ఎంత దారుణంగ మాట్లతున్నారా అని నేను మౌనం వహించాను. వారే మరలా అన్నారు. అలా ఎన్నాళ్ళని పంపగలం? వారు బ్రతికున్నంతకాలం, కోపంగా అన్నాను.

లోకంలో ఇదెక్కడయినా ఉందా? తల్లి దండ్రులు తిండికి జరగక బాధపడ్తున్నప్పుడు కూడ కన్నకూతరు చూస్తూ వూరుకోవటం ఎక్కడయినావుందా? అయినా వున్నదంతా ముందుగా ఖర్చుచేసి, ఆడపిల్లను దేవిరించటం. ఏమిటి మీవాళ్ళు? వాళ్ళేమీ దేవిరించలేదు. "వాళ్ళు అభిమాన ధనులు" ఇది నాకై నే చేసుకున్న నిర్ణయం. నిర్ణయాలు చేసేది నువ్వు కాదు నేను "సమాజం." అయితే ఏమంటారు? నెలనెల మీవాళ్ళకు డబ్బు పం

పటం సాధ్యంకాదంటాను. నేను మావూరు ట్రాన్స్‌పర్ చేయించుకుని వాళ్ళను చూసుకుంటూ అక్కడవుండిపోతాను.

ఆల్ రైట్! గడపదాటి బయటకెళ్ళినతర్వాత శాశ్వతంగ ఈ ఇంట్లో అడుగుపెట్టే అర్హత కోల్పోతావు అన్నారు. రోషంగ మంచిది అన్నాను. అంతేకాదు బాబు నీవెంటరాడు. ఇంకో అస్త్రం ప్రయోగించారు.

వారి మాటలకు తలతిరగసాగింది. వాడికి నేను తల్లి నన్నమాట మర్చిపోయారా? వాడికి తండ్రి నన్నమాట గుర్తుచేస్తున్నాను. సరే వాడిని మీరే అట్టి పెట్టుకోండి, ట్రాన్స్‌ఫర్‌కి అప్లికేషన్ పెట్టాను.

పై సంభాషణ జరిగినతర్వాత వారికి నాకు మాటలు లేవు. విషయం విన్న అత్తగారు బుగ్గలు నొక్కుకుంది. తల్లిదండ్రులు లెక్కువా? భర్త ఎక్కువా? అని. ఈ విషయాలేమీ లెక్క చెయ్యని నేను బాబును నాదగ్గరకు రానీకుండా సినిమాలు, షికార్లు అంటూ తనవెంటే తిప్పుతుంటె విలవిల్లాడిపోతున్నాను.

ఔను మధూ! ఇపుడు చెప్పు నేను తీసుకున్న నిర్ణయం పొరపాటా? ఒక పురుషుడు పెళ్ళయిన తన తల్లిదండ్రులను పోషించినట్లు స్త్రీ పోషించితే తప్పా? చేసేపని ఒకటే ఐనప్పుడు ఒకరుచేస్తే మంచీ, మరొకరుచేస్తే చెడ్డా? "ఇదెక్కడి న్యాయం?" అన్నయ్యలా నన్ను కని, పెంచి విద్యాబుద్ధులను చెప్పించిన తల్లిదండ్రులకు అన్నయ్య లేనిలోటు తీర్చి వారి బాధ్యత తీసుకోవటమా? లేక భర్త మాటలకు జవదాటక వాళ్ళ కష్టాలు వారుచేసుకున్న ఖర్మ అనుకుని మౌనంగ కన్నీరు కార్చుటయే భారత స్త్రీ ధర్మమా? నీ లెటరుకొరకు ఎదురుచూసే,

"నీ సుజాత"